17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 21 నవంబర్ 2023 పేజీలు 8


# క్రిమినల్ కేసులు బనాయిస్తాం



### జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ధాన్యం సేకరణ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు బనాయిస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను హెచ్చరించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణ, వసతి గృహాల తనిఖీ- మరమ్మతులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ కార్యక్రమం మొదలైన దృష్ట్యా ఎక్కడ కూడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ 7

## విద్య, ఆర్థిక పురోగతి సాధనకే..

# కుల గణన



- కుల గణన భావి తరాలకు ప్రయోజనం చేకూర్చుతుంది
- రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

2లో

## బంగారు భవిష్యత్తును

# అందిద్దాం

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవుదాం
- రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణువర్ధన్ 2









# విద్య, ఆర్థిక పురోగతి సాధనకే కుల గణన



కుల గణన భావి తరాలకు ప్రయోజనం చేకూర్చుతుంది



## రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సామాజిక సమానత్వానికి, విద్య, ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని.. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చేయడంతో పాటు భావితరాలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన (క్యాస్ట్ సెన్సస్-2023) నిర్వహణపై విజయవాడలోని మెట్రోపాలిటన్ హోటల్ సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన ఆరు జిల్లాల ప్రాంతీయ స్థాయి సదస్సుకు రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో సామాజిక సమానత్వం, విద్య, ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కుల గణన ఎంతో అవసరమన్నారు. దేశంలో తొలిసారిగా 1872లో జనగణన చేపట్టడం జరిగిందని.. ఆ తర్వాత 1931, 1941లో నిర్వహించిన జనగణన పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. గతంలో కేవలం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే కుల గణన జరిగిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల్లోని పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతో కుల గణనను చేపట్టాలని 2021లో శాసనసభలో తీర్మానం చేసి, కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రతిపాదన గడువు రెండేళ్లు ముగిసినా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనందున ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వమే కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. సామాజిక న్యాయం కోసం కట్టుబడిన ప్రభుత్వం ఇప్పటికే సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు ఏ రాష్ట్రంలోనూ అమలుచేయని విధంగా వినూత్న పథకాలను అమలుచేస్తూ ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. సామాజికంగా, విద్యా పరంగా సంక్షేమ పథకాలను మెరుగ్గా అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సామాజిక, విద్య, ఆర్థిక జీవనోపాధి వంటి అంశాలపై కులాల వారీగా కుల ఆధారిత సమగ్ర గణనను చేపట్టడం జరిగిందన్నారు. సముచిత విధాన నిర్ణయాల అమలు, పథకాల రూపకల్పనకు కుల గణన అవసరం ఎంతో ఉందన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించి ఆర్థిక లబ్ధి చేకూర్చడానికి, సామాజిక న్యాయం అమలుచేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టే కుల గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. కుల గణన చేపట్టడంలో కుల సంఘాల నాయకుల పాత్ర ఎంతో కీలకమైందని.. వారి భాగస్వామ్యంతోనే కుల గణనను పూర్తిస్థాయిలో నిర్వహించగలుగుతామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఉపయోగించి నిర్వహించే కుల గణన ద్వారా అభివృద్ధి ఫలాలు దామాషా పద్ధతిలో నిర్వహించే కుల గణన ప్రజల్లో ఆత్మవిశ్వాసం మరింత పెంచేందుకు కుటుంబంలోని ప్రతి వ్యక్తీ ఆర్థిక, విద్య, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు పునాది వేస్తుందని తద్వారా భావి తరాలకు మరింత ప్రయోజనం చేకూరేందుకు దోహదపడుతుందన్నారు. కుల గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని.. ఈ నెల 21 నుంచి మండల, గ్రామ, సచివాలయ స్థాయుల్లో విస్తృతంగా శిక్షణ తరగతులు నిర్వహించి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా కుల గణన కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి, సమసమాజం దిశగా నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని... ఈ గణన చేపట్టడానికి కేవలం సామాజిక కోణమే తప్ప ఎలాంటి రాజకీయం కోణం లేదని ప్రజల ఆర్థిక ప్రయోజనాల కొరకు నిర్వహించే కుల గణనలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కోరారు.

కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, ఎన్టీఆర్ జిల్లాల ప్రాంతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్య, ఆర్థిక అభివృద్ధికి, కుల గణనను చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందన్నారు. సమాజంలో అసమానతలను తొలగించి.. సంక్షేమ పథకాలను మెరుగ్గా అమలుచేయడంలో కుల గణన ప్రయోజనకరం కానున్నదన్నారు. సమాజంలో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను తెలుసుకోవడానికే మాత్రమే కుల గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాకు చెందిన అన్ని వర్గ, మత, కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమాన్ని పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 605 సచివాలయాల పరిధిలో దాదాపు 4,500 మంది సిబ్బంది, 10,500 మంది వాలంటీర్లు కుల గణన కార్యక్రమంలో నిమగ్నంకానున్నారని.. వారికి పూర్తిస్థాయిలో శిక్షణ అందించి కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.



శాసన మండలి సభ్యురాలు కల్పలతా రెడ్డి మాట్లాడుతూ కుల గణనలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇతర ఉద్యోగస్తులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలన్నారు. బోగస్ సర్టిఫికెట్లపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ జాతులు తెగలకు సంబంధించి ఒకటికి రెండుసార్లు పరిశీలించాలన్నారు. శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ కుల గణన చారిత్రక నిర్ణయం అన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా కుల గణన పక్కాగా చేపట్టాలన్నారు. శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కుల గణనలో వాలంటీర్ల ప్రమేయం లేకుండా సచివాలయ, ప్రభుత్వ శాశ్వత ఉద్యోగస్తులని వినియోగించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల సలహాలు సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వలస కార్మికులు, వలస కూలీలు సంచారజాతులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ కులగణన వివరాలను ప్రకటించి అభ్యంతరాలకు అవకాశం కల్పించాలన్నారు. కుల గణన నిర్వహించే పది రోజులలో ఒకరోజు సెలవు దినంగా ప్రకటించి అందరూ కార్యక్రమాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.



పార్లమెంట్ సభ్యులు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశ సంపదపై అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కుల గణన చేపట్టారన్నారు. కుల పెద్దలు, సంఘ నాయకులతో సమన్వ యం చేసుకోవాలన్నారు. కుల దృవీక రణ పత్రాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. షెడ్యూల్ కులాలు తెగలకు రాజ్యాంగ రక్షణ ఉందని బీసీలకు కూడా రాజ్యాంగ రక్షణ కావాలన్నారు బీసీలు కూడా అట్రాసిటీ చట్టం ప్రతిపాదించాలన్నారు. ప్రైవేట్ సెక్టార్ల కూడా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్నారు కుల గణనపై గ్రీవెన్సు్క ఆన్లైన్ యాప్ ఏర్పాటు చేయాలన్నారు.



కాపు కార్పొరేషన్ చైర్మన్ అడప శేషగిరి మాట్లాడుతూ కుల గణనలో కుల పెద్దల సలహాలు తీసుకోవాలన్నారు. కుల సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు మాట్లాడుతూ ప్రజాసంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు.

ఈ సదస్సులో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల జాయింట్ కలెక్టర్లు డా. పి.సంపత్ కుమార్, సీహెచ్ శ్రీధర్‌బీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శివరామకృష్ణ, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కె.భవాణి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్కే ఆసిఫ్‌బీ ఏలూరు, గుంటూరు జిల్లాల వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్లు డి.రేవతి, ఎస్.గాయత్రీ సంతోషిబీ వివిధ కుల సంఘాల నాయకులు ఎ.నాని, టి.నాగేశ్వరరావు, ఎస్కే అజీజ్, వెంకటేశ్వర్లు నాయక్, డి.కేశవులు, ఆర్.కోటిమాదిగ, రావిశెట్టి గోపీరావు, టి.నాగేశ్వరరావు, రెడ్డి రాంబాబు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, సాంఘిక సంక్షేమ అధికారి ఎం.విజయభారతి, డీఎల్‌డీవో కె.అనూరాధ, ఆరు జిల్లాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తును అందిద్దాం

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవుదాం

## రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణువర్ధన్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బాలల హక్కులను పరిరక్షించి బంగారు భవిష్యత్తును అందించడంతో పాటు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ ఛైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక మాకినేని బసవపున్నయ్య భవన్‌లో చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్), జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా హాజరై సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధిద్దాం-బాలల హక్కులు రక్షిద్దాం, దత్తత ద్వారా తల్లిదండ్రులు-బాలల హక్కు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న బాలల హక్కుల చట్టాలను సమర్థవంతంగా అమలుచేసినప్పుడే చిన్నారులకు బంగారు భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. ముఖ్యంగా పేదరికంలో ఉన్న బాలల జీవితాల్లో వెలుగులు నింపి వారు ఉన్నత స్థితికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషిచేయాల్సిన అవసరముందన్నారు. బాల్యవివాహాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నప్పటికీ ఇంకా అక్కడక్కడ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని.. వీటిని పూర్తిస్థాయిలో అరికట్టాల్సిన అవసరం మహిళా శిశు సంక్షేమం, పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులపై ఉందన్నారు. బాలల హక్కులు, చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించాలని మల్లాది విష్ణు సూచించారు. అడిషనల్ డీసీపీ వెంకటరత్నం మాట్లాడుతూ చిన్నతనం నుంచే తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి క్రమశిక్షణ నేర్పితే భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదుగుతారన్నారు. 6-14 ఏళ్ల పిల్లలకు కల్పిస్తున్న ఉచిత నిర్బంధ విద్యను అమలుచేయడంలో లింగ వివక్షతను రూపుమాపడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. బాలలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని.. పోక్సో, విద్య, బాలకార్మిక చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాదేవి మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టడంతో పాటు బాలల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారాన్ని



అందించడంతో పాటు కిశోర బాలికల్లో రక్త హీనతను నివారించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలలపై వేధింపులు, దోపిడీ, హింస వంటి సంఘటనలను గుర్తిస్తే పోలీసు, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొంటున్నట్లు ఆమె తెలిపారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, ఎస్సీపీసీఆర్ మెంబర్ రాజేంద్రప్రసాద్, దిశ ఏసీపీ వీవీ నాయక్, సిద్దార్థ కళాశాల లెక్చరర్ వరలక్ష్మి, చేయూత స్వచ్ఛంద సంస్థ సైకాలజిస్టు కృష్ణకుమారి, చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, ఐసీడీఎస్ సీడీపీవోలు జి.మంగమ్మ, కె.నాగమణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఏపీఎస్ఆర్ఎంసీ హైస్కూల్, సీవీఆర్ హైస్కూల్, వంగవీటి మోహనరంగా మెమోరియల్ బాలికల పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్ర కుటుంబానికి దాతల సహకారం






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివంగత సిటీ కేబుల్ రిపోర్టర్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి దాతలు సహకారం అందించారు. ఈ నెల 13 వ తేదీ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న చల్లపల్లి కి చెందిన సిటీకేబుల్ రిపోర్టర్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి ఏపి సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిసి నాయకులు చిలకలపూడి పాపారావు తన కార్యాలయంలో సోమవారం 10 వేల రూపాయలను అవనిగడ్డ ప్రెస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావుకు అందచేశారు. వైయస్ఆర్‌సిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు అవనిగడ్డ ప్రెస్ క్లబ్‌లో కార్యదర్శి శ్రీనివాసరావుకు 5 వేల రూపాయలు, డీలర్ కామిశెట్టి వినయ్ కుమార్(నాని) 5 వేల రూపాయలను, సీనియర్ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు 5 వేల రూపాయలు, సిడిపిఓ శేషుకుమారి వెయ్యి రూపాయలు, తహశీల్దార్ ఎల్ శివరామ కృష్ణ 2 వేల రూపాయలు, విజయకృష్ణ గ్యాస్ ఎంటర్ ప్రైజెస్ అధినేత మత్తి శ్రీనివాసరావు 5 వేల రూపాయలను, బిసి వెల్ఫేర్ 3,500 రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దివి సారంగపాణి అయ్యంగార్, ప్రెస్ క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, అలపర్తి గోపాలకృష్ణ, రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, బాసు లంకబాబు, కోట యూరిగగారిన్, సింహాద్రి జయరామ్, ఇమ్మడిశెట్టి రామారావు, కోడూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పెరవల్లి వీరశేఖర్, జోన్న రవి శంకర్, కంచర్లపల్లి నాంచారయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివశంకర్ భగవాన్‌కు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరు వారిపాలెం కృష్ణా నదీపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర్ భగవాన్‌కు దక్షిణాయనం, శరత్ ఋతువు,కార్తీకమాసం,శుక్ల పక్షం అష్టమితిథిని పురస్కరించుకుని కార్తీక సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ, ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిలు ముందుగా కృష్ణానదీజలాలలతో అభిషేకించి నవవిధ అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోసి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని తీర్ద అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు 6 వేల మంది పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించి సామూహికంగా లింగాష్టకం పారాయణం చేశారు. దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.

## ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని నవంబర్ 19 వ తేదీ కామర్స్ మ్యాన్ ఎక్స్‌పో నిర్వహించి వచ్చిన మొత్తాన్ని వాణిజ్య శాఖ అభివృద్ధి కొరకు ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. కామర్స్ మ్యాన్ ఎక్స్‌పో ప్రారంభించి ఈ సంవత్సరం నో మ్యాన్ టు స్టడీ అనే అంశంపై ఉపన్యాసించారు. అధ్యాపకులు వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి ఆర్ అంకారావు, దినా ఎలిజిబిత్, డాక్టర్ నాగ రాజు, జయశ్రీ, జి లలిత లతో పాటు బి.కామ్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. విద్యార్థులు 20 పూల కుండీలను ప్రిన్సిపాల్‌కు అందచేశారు.

## గ్రంధాలయ వారోత్సవాల ముగింపులో బహుమతులు ప్రధానం



**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్:** రెడ్డిగూడెం మండల కేంద్రంలో గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ బహుతులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణీ, ఎంపీటీసీ కుపిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ వెంకయ్య, జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మశీల, గీతాంజలి హైస్కూలు ప్రిన్సిపాల్ మల్లిఖార్జునరెడ్డి, నారాయణ హైస్కూలు శ్రీనివాసరావు, గ్రంధాలయ అధికారి వెంకటేశ్వర్లు, డి. విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. 56 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ నెల 14 వ తేది నుండి 19 వ తేదీ వరకు జరిగిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, కథలు చదవడం, చెప్పడం, వ్యక్తృత్వ పోటీలు, క్విజ్, చెస్ పోటీలు, క్యారమ్ బోర్డులు, మహిళలకు నిర్వహించిన మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందచేసి విజేతలకు మెరిట్ సర్టిఫికేట్లు కూడా అందచేశారు. గ్రేడ్ 1 గ్రంధాలయ అధికారి ప్రభుదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, విజ్ఞాన విహార ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ నాగ సూర్య తేజ, డాక్టర్ సి ఆర్ నాగ శంకర ఆనంద్, ఎం.పి.టి.సి తోట గణేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్, విజ్ఞాన విహార స్కూల్ ఉపాధ్యాయులు టి శ్రీనివాస్, ఎవిఆర్ కళాశాల అధ్యాపకులు సురేష్‌లు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ నుండే గ్రంధాలయాల్లో విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకో వాలని గ్రంధాలయాలే విద్యా బండాగారాలన్నారు. ఈ సందర్భంగా ఎం. పి.పి, జడ్.పి.టి.సిలను దుసాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జల మిషన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ, నవంబర్ 20, మేజర్ న్యూస్:** అల్లూరు గ్రామంలో జల జీవన్ మిషన్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా రూ.48 లక్షల అంచనా వ్యయంతో పైపు లైన్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి సుక్షితమైన తాగునీటిని అందజేయడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ పనులు.. ఏ పల్లెలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు.నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్లు ఏర్పాటు పనులు వేగవంతంగా సాగుతున్నాయి.త్వరలోనే నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనో చూవీ బైట్స్ విడుదల

**విజయవాడ మేజర్ న్యూస్ :** హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ ఈనో.. ఇప్పుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్, ఈనో చూవబుల్ బైట్స్ ను టాంగీ లెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలి, బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఒక ఆవిష్కరణ. ఈనో చూవబుల్ బైట్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇందులో 1000 మి.గ్రా ఖటికా చూర్ణ శక్తిని కలిగి ఉండగా, ఇది ఒక నిమిషంలోపు ఎసిడిటీపై పని చేస్తుంది. ఇది సింగిల్స్ పిల్లో పౌచ్, 10ల ప్యాక్, 30ల ప్యాక్ మూడు ఎస్‌కెయులలో లభిస్తుంది.

## విజయ మహిళా ఫార్మసీలో ఔషధ వారోత్సవాలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఎనికెపాడులోని ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ ఎనికెపాడు ప్రాంతీయ శాఖ వారు విజయ మహిళా ఫార్మసీ కళాశాలలో ఔషధ వారోత్సవాలు 2023ను నిర్వహించారు. ఈ ఔషధ వారోత్సవాలు ఫార్మసిస్టులు రోగుల భద్రతలో భాగస్వాములు కండి అనే అంశంపై నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వై పద్మావతి సివిల్ సర్జన్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి హాజరైనారు. రోగుల భద్రతలో వైద్య బృందం తో పాటు అనుసంధాన వైద్య బృందము పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఎందుకనగా ఔషధాలను తయారు చేస్తున్న ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వై పద్మావతి తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కోలా విజయ శేఖర్ పర్యవేక్షణలో కళాశాలకు చెందిన ఫార్మా డి విద్యార్థులచే మెడికల్ క్యాంపులు నిర్వహించబడుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పద్మలత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను త్వరగా పరిష్కరించండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో వచ్చిన 30 ఫిర్యాదులకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారాలు అందించాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం ఉదయం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగానికి 5, టౌన్ ప్లానింగ్ విభాగానికి 15, రెవెన్యూ విధిభాగానికి ఒకటి, హెల్త్ విభాగానికి ఒకటి, పీవో యుసీడీ విభాగానికి 6, ఎలక్షన్ విభాగానికి ఒకటి, ఏసీ ప్రాజెక్ట్ విభాగానికి ఒకటి మొత్తం కలిపి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి అందుకున్న ఈ ఫిర్యాదులకు సత్వర పరిష్కారాలు ఇవ్వాలని సంబంధిత విభాగం అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) రోహిణి, జాయింట్ డైరెక్టర్ అమృత్ కే. లత, సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) వెంకటలక్ష్మి, ఏ డి హెచ్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.





## చంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు దివిసీమ జర్నలిస్టులు వినతి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఈ నెల 13 వ తేదిన చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద చల్లపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కళ్ళేపల్లి చంద్ర ఈ నెల 13 వ తేదిన ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం చాలా భాదాకరం. తన కుమారుడి చదువు కోసం హాస్టల్ ఫీజు చెల్లించలేక ఇలా ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోటులో పేర్కొన్నారు. చంద్ర మరణం వల్ల ఆ కుటుంబం దిక్కులేనివారయ్యారు. గత 16 సంవత్సరాలుగా అవనిగడ్డ నియోజకవర్గంలో సిటీకేబుల్ రిపోర్టర్‌గా చంద్ర ఎన్నో సేవలు అందించారు. ప్రభుత్వం తరుపున అతనికి జర్నలిస్ట్ గుర్తింపు కార్డు అయిన అక్రిడేషన్లు ఉన్నాయి. ఫోర్త్ ఎస్టేట్గా ఉన్న జర్నలిస్ట్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకోవడం విచారకరం. కావున చంద్ర కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించేందుకు, ఇద్దరు పిల్లలకు చదువుకు సహాయ సహకారాలు అందించాలని, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని మచిలీపట్నం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబుకి దివిసీమ జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున వినతి పత్రం సమర్పించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చంద్ర పిల్లల చదువుకు సహాయపడాలని, చంద్ర భార్యకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరగా తగిన న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివిసీమ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు దివి సారంగపాణి, అయ్యంగార్, పునుమాక సద్గునరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు సి హెచ్ రమేష్, సింహాద్రి జయరామ్, ఆర్ సుబ్రహ్మణ్యం, జొన్నా రవిశంకర్, పెన్ నాయకులు అప్పికట్ల శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు కోట యూరిగాగారిన్, అసోసియేషన్ నాయకులు నాంచారయ్య, కళ్యాణ్, రామారావు పాల్గొన్నారు.



# సీపీ కార్యాలయంలో స్పందనలో 91 ఫిర్యాదులు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాసమస్యల సత్వర పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డి.సి.పి. రూరల్ అజిత వేజెండ్ల స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 24 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 21 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు, ఇంటి అద్దె విషయం సంబంధించినవి 05 ఫిర్యాదులు, బైక్ దొంగతనం గురించి 01 ఫిర్యాదు, త్వరిత గతిన పరిష్కరించాల్సిన కేసులకు సంబంధించి 01 ఫిర్యాదు, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు, మొత్తం91 ఫిర్యాదులును స్వయంగా స్వీకరించారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూర్, మేజర్ న్యూస్ :** స్పందనలో నమోదవుతున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో సబ్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఓ ఎస్ వి నాగేశ్వరావు, జడ్పి సీఈవో జ్యోతి బసు పాల్గొని అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ డివిజన్ మండల గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాలలో నమోదవుతున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, తిరిగి మరల నమోదు అవుతున్న అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోనే సమస్యలను పరిష్కరించినట్లయితే మండల, డివిజన్, జిల్లా స్థాయికి అర్జీదారులు వచ్చే అవకాశం ఉండదన్నారు. అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్థం చేసుకొని అర్జీ దారుని సమక్షంలోనే సంబంధిత అధికారులతో పరిష్కారం చూపినట్లయితే అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తారన్నారు. ఎక్కువగా నమోదవుతున్న అర్జీలపై సంబంధిత శాఖలకు చెందిన అధికారులు దృష్టి పెట్టడం ద్వారా ప్రాథమిక స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. ఫిర్యాదులను అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని సబ్ కలెక్టర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు.

స్పందనలో వచ్చిన ఆర్జీ 122 నమోదు కాగా వీటిలో రెవెన్యూ 48, పోలీస్ 22, పంచాయతీరాజ్ 5, విభిన్న ప్రతిభవంతులు 5, హెల్త్ 4, బిసి వెల్ఫేర్ 4, ఐసిడిఎస్ 4, సర్వే అండ్ సెటిలిమెంట్ 3, అటవీ 2, దేవాదాయ శాఖ 2, డిఆర్‌డిఏ 2, పౌరసరఫరాలు 2, విద్య 1, మత్స్య 1, పశుసంవర్ధక శాఖ 1, వ్యవసాయ 1, గనులు భూగర్భ శాఖ 1, ఎక్సైజ్1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాపు 1, రోడ్డు భవనాలు 1, హౌసింగ్ 1, యూత్ వెల్ఫేర్ 1, కార్పోరేషన్ 1, ఉపాధికల్పన 1 ఆర్జీలు నమోదు అయ్యాయన్నారు.

కార్యక్రమంలో డిఆర్వో ఎస్.వి. నాగేశ్వరావు, జడ్పి సీఈవో జ్యోతి బసు, డియం పౌరసరఫరాలు యం వెంకటేశ్వరర్లు, ఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి రజినికుమార్, వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్. నాగమణెమ్మ, డ్వామ పిడి జె. సునీత, ఆరోగ్యశ్రీ కో–ఆర్డినేటర్ జె సుమన్, గురుకుల పాఠశాల జిల్లా కో–ఆర్డినేటర్ సుమిత్రదేవి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# నగరపాలక సంస్థ కమిషనర్ మున్సిపల్ కౌన్సిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ నీ ప్రభుత్వానికి సరెండర్ చేయాలి అని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ తదితరులు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. గత రెండు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అమలు చేయని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ కు సోమవారం స్పందన కార్యక్రమంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ తరఫున ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘా లు, భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లంకి శెట్టి బాలాజీ మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నంలో యూనియన్ బ్యాంకు వారు కేటాయించిన 40 కోట్ల రూపాయలతో స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ నిర్మాణం నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం ఎంపీ లెటర్ పై స్వదస్తూరితో స్థలం కేటాయించి ఆ స్థలమునకు ప్రభుత్వ పరంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, కౌన్సిల్ పాలకవర్గం స్వతంత్ర సమరయోధుడిని, మచిలీపట్నం కేంద్రంగా ఆంధ్రాబ్యాంక్ స్థాపించి కుల మతాలకు అతీతంగా ఎంతో మందికి జీవనోపాధి కల్పించిన వ్యక్తి పేరును విస్మరిస్తూ గత రెండు సంవత్సరాల నుండి సదరు అంశాన్ని కౌన్సిల్ అజెండాలో పెట్టకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఎదుట మచిలీపట్నం ఎంపీ పట్టాభి స్మారక భవనం అంశంపై జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో వివరణ కోరిన కూడా మచిలీపట్నం మున్సిపల్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని, అలాగే బిల్డింగు సాధన కమిటీ సభ్యులు కౌన్సిల్ ఏజెండాలో పెట్టమని పలుమార్లు మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ ను, మేయర్ ను కలిసిన పట్టాభిస్మర క భవనం విషయాన్ని కమిషనర్, పాలకవర్గం వారు సమాధానం చెప్పకుండా గత రెండు సంవత్సరాల నుండి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. సాక్షాత్తు జిల్లా మెజిస్ట్రేట్ అయిన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేయని మచిలీపట్నం మున్సిపల్ నగరపాలక సంస్థ కమీషనర్ ను ప్రభుత్వానికి సరెండర్ చేసి, మచిలీపట్నం మున్సిపల్ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేయనందుకు కౌన్సిల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజల మనోభావాలను తెలియజేస్తూవినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభి మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ సభ్యులు, వేమూరి రామకృష్ణారావు, ఏఆర్‌కే మూర్తి, పి.వి.ఫణి కుమార్, ప్రముఖ న్యాయవాది, పుప్పాల ప్రసాద్, వివిఎస్–ఎస్ఆర్ శర్మ, మోపర్తి సుబ్రమణ్యం, జనసేన మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి, బండి రామకృష్ణ, జనసేన నాయకులు, గడ్డం రాజు, వంపుగడల చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, గోపు సత్యనారాయణ, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, టిడిపి మహిళా నాయకురాలు, లంకిశెట్టి నీరజ తదితరులతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.

# ఘనంగా గ్రంధాలయ వారోత్సవాల ముగింపు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా చివరి రోజున ముగింపు, బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా విచ్చేసినారు. కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ తిప్పరమల్లీ జమల పూర్ణమ్మ, పౌర గ్రంధాలయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీక్షితులు పాల్గొన్నారు. విజయవాడ ఆర్ట్ సొసైటీ కార్యదర్శి కొలుసు సుబ్రమణ్యం, సలహాదారు, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్త గుమ్మా సాంబశివ రావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే గారు అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఠాగూర్ స్మారక గ్రంధాలయం చాలా పురాతనమైంది అని, గ్రంధాలయాలు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించాయి అని పేర్కొన్నారు. పిల్లలను ప్రతీ ఒక్కరూ గ్రంధాలయానికి పంపాలని, విజ్ఞానం అందేలా చూడాలని అన్నారు. మనం అంతా మన చరిత్రను గుర్తు చేసుకోవాలి అంటే గ్రంధాలయాలు ఎంతో దోహదం చేస్తాయి. ఈ ప్రభుత్వం వచ్చాక మనం మన గ్రంధాలయం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రంధాలయాల అభివృద్ధికి పాటుపడుతుంది అని అన్నారు. గ్రంధాలయాలలో చదివి విద్యార్థులు పాఠకులు మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి అని కోరుకుంటున్నానన్నారు. దీక్షితులు మాట్లాడుతూ గ్రంధాలయాలు గతంలో కంటే ప్రస్తుతం భిన్నంగా ఆధునిక పద్ధతిలో, అధునాతన పరిజ్ఞానం అమలులోకి వచ్చింది అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాల్ని యువత సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసుకోవాలి అని అన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రంధాలయాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ అతిథులు కలిసి ఎమ్మెల్యేని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఎమ్మెల్యే అతిథులు అందరినీ జ్ఞాపిక అందచేసి సత్కరించారు. చివరిగా వారం రోజులు వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, పుస్తకాలు బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో చుట్టూ పక్కల పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రంధాలయ అధికారిణి కె.రమాదేవి, గ్రంధాలయ సిబ్బంది జి. ఉమా రాణి, వై.ధనలక్ష్మి, డి.రమేష్, కే.రాంబాబు, జే.శంకర్, కుమార్ పాల్గొన్నారు.

# జనసేన, టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన, తెలుగుదేశం పార్టీ నేతల మధ్య ఎటువంటి విభేదాలు లేవని ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజులలో జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆమంచి స్వాములు అన్నారు. నాగాయలంక మండలంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడానికి నియోజకవర్గానికి విచ్చేసిన స్వాములు మండల జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జనసేన తెలుగుదేశం పార్టీలు రెండు కలిసిన తరువాత వైసిపి నాయకులకు మింగుడు పడటం లేదని ఎక్కడికక్కడ ప్రతిపక్ష నాయకులను బయటకు రానివ్వకుండా సమస్యలపై ప్రశ్నించకుండా పోలీస్ వ్యవస్థని ఉపయోగించి ప్రతిపక్షాలు గొంతు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు ఉపయోగపడకుండా వైసిపి నేతలకు మాత్రమే ఉపయోగపడుతుందని, అవనిగడ్డలో ప్రముఖ డాక్టర్ హత్య జరిగి 3 సంవత్సరాలు కావస్తున్న కేసు నేటికి అతీగతి లేదని రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో నియంతగా పరిపాలిస్తున్న ముఖ్యమంత్రికి ధీటుగా మంత్రులు దుర్మార్గాలు చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు చూపుతున్న పాత్రికేయులపై కూడా దాడులు జరుగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ రావడం సంతోషించతగ్గ విషయం అని నిజమే ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. రాధారంగా మిత్ర మండలి నాయకులు బుల్లేట్ ధర్మారావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, కృష్ణాజిల్లాకు మోహనరంగా పేరు పెట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల మంది అర్జీలు సమర్పించినప్పటికి రంగా పేరును ప్రజల నుండి దూరం చేయాలని జిల్లాకు పేరు పెట్టకుండా వైసిపి నేతలు అడ్డుకున్నారని, జనసేన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత మచిలీపట్నం జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టడం ఖాయం అన్నారు.

అవనిగడ్డలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకొని ఘటనలు జనసేన వీరమహిళలపై ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు ప్రత్యక్షంగా దాడిలో పాల్గొనడం హేయమని దాడిలో గాయపడిన వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు, ఎం.పి.టి.సి సభ్యులు కటికల వసంత్, బొప్పన బాణు, తోట ఆంజనేయులు, సనకా గోపాలరావు, మునిపల్లి శ్రీలక్ష్మీ, అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవ, గుగ్గిలం అనీల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా జనసేనను వీడేది లేదు



**అవనిగడ్డ,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ప్రభుత్వ ఉద్యోగాన్ని వీడి జనసేన పార్టీలో చేరడం జరిగిందని, తన ప్రాణం పోయే వరకు పవన్ కళ్యాణ్ ని, జనసేన పార్టీని వీడేది లేదని జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు అన్నారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో శేషుబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెళ్ల మనోహర్ మంగళగిరి పార్టీ కార్యాలయంలో తనను మందలించినట్లు, దానికి మనస్తాపంతో తాను జనసేన పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరుతున్నట్లు కొంతమంది గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. అవనిగడ్డ కు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు రమేషన్న అడిగాడు, నేను మంజూరు చేస్తున్నాను అంటూ రూ. 93.5కోట్ల రూపాయలు వరాల జల్లు ప్రకటించి ఏడాది గడిచినా హామీలు అమలుకు నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ల ఆధ్వర్యంలో మహా ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే జనసేన పార్టీ వీర మహిళలపై దాడికి పాల్పడ్డారని, దానికి నిరసనగా తరువాత రోజు రెండు పార్టీల ఆధ్వర్యంలో అవనిగడ్డ బంద్ కి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. బంద్ కి పిలుపునిచ్చేప్పుడు పార్టీ నాయకులను అందరిని కలుపుకుని వెళ్లాలని మాత్రమే నాదెళ్ల మనోహర్ తనకు సూచించారు తప్ప, తనను ఏమి దూషించడం జరువలేదని అన్నారు. వీర మహిళలపై స్థానిక ఎమ్మెల్యే చేసిన దాడి విషయంలో మనోహర్ తమతో, వీర మహిళలతో మాట్లాడి సంఘీభావం తెలిపారని, తమకు జనసేన పార్టీ తోడు ఉంటుందని తెలిపారని అన్నారు. అంతే తప్ప నాదెళ్ల మనోహర్ తనను దూషించడం, తాను మనస్తాపంతో పార్టీ మారుతున్నట్లు కేవలం వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారమే తప్ప అందులో నిజం లేదని అన్నారు. నియోజకవర్గంలో సమస్యలపై వివిధ పద్దతులలో నిరసనలు తెలుపుతూ పోరాటాలు చేస్తుంటే తనను వ్యక్తిగతంగా ఇబ్బంది పెడతామని, తన భార్య ఉద్యోగం విషయంలో ఇబ్బంది పెడతామని, తన బిడ్డలను కూడా కిడ్నాప్ చేస్తామంటూ వైసీపీ నేతలు పలుమార్లు బెదిరింపులకు గురిచేసారని, అప్పుడే భయపడని నేను ఇలాంటి ప్రచారాలకు భయపడేది లేదని, తన ప్రాణం పోయేవరకు పవన్ కళ్యాణ్ ని, జనసేన పార్టీని వీడేది లేదని, రానున్న ఎన్నికలలో అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థిని తప్పకుండా గెలిపించి పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ ఇస్తామని శేషుబాబు తెలిపారు.



## ధరలు పెంచడమే ఈ ప్రభుత్వానికి పరిపాటి

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ఖజానా ఖాళీ అయిన ప్రతిసారీ జగన్ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, మద్యం ధరలు పెంచడమే పరిపాటిగా పెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ, నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్లో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పి. వి. ఫణి కుమార్, కొల్లేరు సత్యనారాయణలు మాట్లాడుతూ మద్య నిషేధం అని అధికారంలోకి వచ్చి ఆ తర్వాత నియంత్రణ అని మాట మార్చిన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు ధరల దోపిడీతో పిండేస్తున్నారని ఆరోపించారు. ధరల షాక్తో మందుబాబులను తగ్గిస్తామని చెప్పి ఆ తర్వాత ఆదాయం పెంచుకునేందుకు ప్రభుత్వం కుప్పిగంతలు వేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల తరపున జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నాము అన్నారు. మద్యంపై ఆదాయాన్ని రుచిమరిగిన ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో చేయని విన్యాసం లేదని, నియంత్రణ పేరుతో పేదల కష్టార్జితాన్ని కొల్లగొట్టి మూడురెట్లు అమ్మకాలు పెంచుకున్న ప్రభుత్వం, మందుబాబులు దూరమైపోతున్నారని తెలియగానే ధరలు తగ్గించి నిషేధ హామీకి తూట్లు పొడిచిందని ధ్వజమెత్తారు. ఇక రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయన్నారు. ఎక్కడికక్కడ రోడ్లన్నీ గుంతలు పడడంతో ప్రజలు రోడ్లపై ప్రయాణాలు చేయాలంటే అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే ఎవరైనా ఇసుక అక్రమాలపై ప్రశ్నిస్తే సమాధానం మాత్రం చెప్పకుండా అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ వారిపైనే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, బత్తిన అగస్తేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవానికి షేక్ అచ్చబాకి ఆహ్వానం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ఈ నెల 26వ తేదీ నుండి జరుగు కడప అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉరుసు మహోత్సవనికి సోమవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ అచ్చబాని కలిసి వారిని ఉరుసు మహోత్సవానికి ఈదర-యే- అమీనియ చిస్టియా షా మచిలీపట్నం గురువు శిష్య బృందం ఆహ్వానించారు.

## ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని దక్షిణ భారతదేశ కాపు జెఎసి కన్వీనర్ దాసరి రాము అన్నారు. సోమవారం నాగాయలంక లో నిర్వహిస్తున్న దివిరాయల కాపు సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన రాము నాగాయలంక వెళ్తూ మార్గం మధ్యలో ఉన్న మండల పార్టీ జనసేన అధ్యక్షులు గుడివాక శేషుబాబు కార్యాలయానికి విచ్చేసి జనసైనికులు, వీరమహిళలను అందరిని ఆత్మీయంగా పరిచయం చేసుకుని ఇటివల అవనిగడ్డలో జరిగిన పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన గుడివాక శేషుబాబును, జనసైనికులను, వీరమహిళలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలను విజయవంతం చేస్తూ అవనిగడ్డలో జనసేన జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి లు బొప్పన బాణు, కటికల వసంత్, తోట ఆంజనేయులు లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరుతో తెలుగు దేశం, జన సేన సంబరాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అవనిగడ్డ లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి, టపాసులు పేల్చి చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి జైలుకు వెళ్లి వచ్చాడు కాబట్టి, అందరూ జైలుకి వెళ్లాలనే దుర్మార్గపు ఆలోచనతో చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని, 53 రోజుల పాటు జైలులో అక్రమంగా నిర్బంధించారని అన్నారు. జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు మాట్లాడుతూ నిజం గెలిచిందని అన్నారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర, 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు ప్రపంచ దేశాల అధిపతులతో శభాష్ అనిపించుకున్నారని, ఎటువంటి అవినీతి మచ్చ లేని చంద్రబాబు ని కుట్రతో జగన్మోహన రెడ్డి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని అన్నారు. నాలుగు రోజులు ఆలస్యమైనా నిజం తప్పకుండా గెలుస్తుందని, క్వాష్ పిటిషన్ లో సైతం చంద్రబాబు విజయం ఆధిస్తారని అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుని, అధికారాన్ని చేపడతామని, వైసీపీ పార్టీకి, వైసీపీ నాయకులకు రాజకీయ సమాధి కట్టడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ బాబావలి, బండే రాఘవ, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెగ్యులర్ బెయిల్ మంజూరు పట్ల చిట్నేని హర్షం



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ కేస్ లో హైకోర్టు రెగ్యులర్ బెయిల్ సోమవారం మంజూరు చేయడం పట్ల ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ తెలుగు రైతు అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిట్నేని మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడికి రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో న్యాయం జరిగిందని, భారత రాజ్యాంగం పట్ల, న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో గౌరవం, నమ్మకం పెరిగాయని చెప్పారు. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు బనాయించి, ఏభై రెండు రోజులు అన్యాయంగా జైలులో ఉంచిన, జగన్ కు రోజోయే ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని చిట్నేని తెలిపారు

## బండారు రోశయ్యకు మాజీ ఎమ్మెల్యే సౌమ్య శుభాకాంక్షలు



**నందిగామ, నవంబర్ 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనముగా నియమితులైన బండారు రోశయ్య ని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చేకాలం ఎన్నికల కాలం కాబట్టి గ్రామంలో పార్టీ బలోపేతానికై కృషి చేయవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను అరికట్టాలని ఆర్డీవోకు వినతి పత్రం



**నందిగామ, నవంబర్ 20, మేజర్ న్యూస్ :**మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యం లో బెల్ట్ షాపులను అరికట్టాలని నంది గామ రెవిన్యూ డివిజన్ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోటా నాగమల్లేశ్వరరావు, జనసేన నాయకులు వెంకటరావు మాట్లాడుతూ నందిగామ మండలంలో ప్రతి గ్రామంలో సుమారుగా 200 పైబడి బెల్ట్ షాపులు ద్వారా మద్యాన్ని విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఏ సందు చూసిన,ఏ గొంది చూసిన మద్యం బెల్ట్ షాపులో కనిపిస్తున్నాయని, రాత్రులు ఏడు గంటలు దాటితే గ్రామాల్లో పిల్లలు, విద్యార్థులు, మహిళలు, బయటకు రావడానికి భయపడుతున్నారని వారు పేర్కొన్నారు. గతంలో నందిగామమండల తెలుగు దేశం పార్టీ తరఫున సంబంధిత అధికారులకు చెప్పి ఉన్నామని అయినను అధికారులు నిమ్మకు నిరుత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఈయొక్క కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎస్సీ సెల్ నాయకులు వేల్పుల బిక్షాలు, గ యూనిట్ ఇన్చార్జి గరిమెడి సురేష్, అడవిరావులపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రోశయ్య, వెంకట రామయ్య, కొండూరు నరసరావు, ప్రభుదాసు, మరియదాసు, బుచ్చిబాబు బలపోగు వెంకటేశ్వర్లు, ఎస్కే నాగుల్ మీరా, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించిన సీపీఎం పార్టీ

**నందివాడ,మేజర్ న్యూస్:** గుడివాడ ధనియాల పేటలో నీళ్లు లేక ఎండిపోయిన వరి పంట పొలాలను సోమవారం రైతులతో కలిసి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ఈ వరి పొలాలకు పైన కంకులు కొంత బాగం తయారైనా కంకి కింద బాగాన ఇంకా పాలు పోసుకోని పరిస్థితి వచ్చిందన్నారు. సాగునీరు లేని కారణంగా వరి చేను గడ్డిలా తయారయ్యి దిగుబడి రాకపోవడం వల్ల రైతులకు భారీనష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సకాలంలో చేతికి రావలసిన వరిపంట సకాలంలో సాగు నీరు లేకపోవడం వల్ల రైతులకు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి సాగునీరు లేక ఎండిపోతున్న వరి పొలాలకు తక్షణమే కాలువ ద్వారానే సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి





**రెడ్డిగూడెం, మేజర్న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం ఆంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలనే ప్రధాన ధ్యేయంతో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెం మండలంలోని నాగులూరు గ్రామంలో రూ. 2.7కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులూరు ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో సబ్స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. నూతనంగా నిర్మించిన సచివాలయం-2 పరిధిలోని రాఘవాపురం గ్రామంలో నూతనంగానిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఈక్రాప్ బుకింగ్, రైతు సంక్షేమ పథకాల అమలుతో రైతు భరోసా కేంద్రాలు పారదర్శకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు అంతర్జాతీయ ఖ్యాతిని గడించాయన్నారు. ఈకార్యక్రమంలో మైలవరం ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రెడ్డిగూడెం జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య, రెడ్డిగూడెం పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్రెడ్డి, రెడ్డిగూడెం మండల రైతు సమాఖ్య అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరెడ్డి(పెదబాబు), మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్కుమార్రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బొలగాని తిరుపతిరావు, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణితో పాటు పలువురు వైసీపీ శ్రేణులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డుని సరి చేయించిన రావి



**నందివాడ,మేజర్.న్యూస్:** రోజు చింతలగుంట నుంచి స్కూలుకు వెళ్లి పిల్లల ఇబ్బందులను చూడలేక గుడ్లవల్లేరు మండలంలో చింతలగుంట నుండి విన్నకోట వెళ్లే కాల్వగట్టు రోడ్డు గుంతలతో అధ్వన్నంగా మారి స్కూల్ వెళ్లే పురిటిపాడు, కట్టావానిచెరువు, తాడిచర్ల, చింతలగుంట గ్రామల స్కూల్ పిల్లలు, గ్రామస్తులు చాల ఇబ్బందులు పడుతున్నారని చింతలగుంట టీడీపీ నాయకులు ఈడే మోహన్ గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రావి వెంకటేశ్వర్రావు కు తెలియజేశారు.ఆయన వెంటనే స్పందించారు. వెంటనే పొక్లయిన్ ఏర్పాటు చేసి రోడ్డు ని సరిచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. చెప్పిన వెంటనే ప్రొక్లైన్ ఏర్పాటు చేసినందుకు చింతలగుంట గ్రామస్తులు రావికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి రామ్మోహన్, బెజవాడ వెంకయ్య, అబ్దుల్ కరీమ్,ఈడే నాగార్జున, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, వేముల కొండ, పోసిన గోపి, ఏకుల కొండ,వార దావీదు, లుక్కా నాగరాజు,యార్లగడ్డ సందీప్ లంకా నాగభూషణం, బెజవాడ నరసింహారావు, మహమ్మద్ బాజీ,రామతుల్లా, మజబులు, ఈడే భీమేష్, బెజవాడ సుబ్బయ్య, బెజవాడ విగ్నేష్, ఈడే కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్సీ

**నందిగామ, నవంబర్ 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని అనాసాగరంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భజన మండలి ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని సత్యసాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయిబాబా 98 వ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని.. ప్రజలను భక్తి వైపు మరలించడంతో పాటు.. సేవా భావాన్ని పెంపొందించే విధంగా శ్రీ సత్య సాయి సేవా సమితి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. శ్రీ సత్య సాయి సేవా సమితి కార్యక్రమాల్లో పాల్గొనడం అంటే తనకు ఎంతో ఆసక్తి అని రాజకీయం, పదవులు, అధికారం శాశ్వతం కాదని.. బాబా బోధనలైన శాంతి, సేవా, ప్రేమ నిజమైన మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని చెప్పారు. నందిగామలో ఆధ్యాత్మిక భావన పెంపొందించే విధంగా శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సమితి కన్వీనర్ ఉప్పుటూరి వాసుదేవరావు,స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన రామిరెడ్డి శ్రీధర్



**నందిగామ, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** మినిస్ట్రీ ఆఫ్ ఎమ్ యస్ ఎం ఇ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు కంచల గ్రామంలో పేర్నా రాధాకృష్ణమూర్తి గ్రంథాలయంలో శ్రీ స్వామి వివేకానంద సేవా సమితి వారి సహాయంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. 18 నెలల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు గ్రంథాలయ నిర్వాహకులు రామిరెడ్డి శ్రీధర్. ప్రారంబించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఈ కార్యక్రమాన్ని మా గ్రంథాలయం లో పెట్టాలని ముందుకు వచ్చిన స్వామి వివేకానంద సేవాసమితి వారికి ప్రాజెక్టు డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామస్తుల సహకారం అందిస్తే కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులను ట్రైనింగ్ ఇస్తామని తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని కంచంలలో నిర్వహించటం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించాలని తెలియజేశారు. శ్రీ స్వామి వివేకానంద సేవా సమితి (స్కిల్ డెవలప్ మెంట్) ప్రాజెక్టు డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి వర్మి కంపోస్ట్ ఇంచార్జి మాధవి, (చందాపురం). ట్రైనింగ్ ఇంచార్జ్ సుంకర రాణి కుమారి,ఎంపీపీ స్కూల్ హెచ్ఎం శ్యామల, విజయ డైరీపాల సేకరణ ఉద్యోగి హరి వెంకట నరసింహారావు. ఆర్టీఐ ప్రతినిధి సుంకర ఆది నరసింహారావు. మహిళలు పద్మ,కృష్ణవేణి రజిని గ్రామస్తులు రామిరెడ్డి రామారావు కొండలరావు,వాసయ్య తాడపనేని కోటేశ్వరరావు, పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు

## క్రిమినల్ కేసులు బనాయిస్తాం : జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ధాన్యం సేకరణ ప్రక్రియలో అవకత వకలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు బనాయిస్తామని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు అధికారులను హెచ్చ రించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణ, వసతి గృహాల తనిఖీ–మరమ్మతులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ కార్యక్రమం మొదలైన దృష్ట్యా ఎక్కడ కూడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలతో పాటు సహకార శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సంవత్సరం ధాన్యం సేకరణలో రైతులకు ఏలాంటి సమస్య రాకూడదని స్పష్టం చేస్తూ ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా అవకతవకులకు పాల్పడితే సహించేది లేదని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసులు బనాయిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ రైతు భరోసా కేంద్రాల పనితీరు పరిశీలించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల వద్ద అందు బాటులో ఉండి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరుగుతూ ఉందా లేదా గమనించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి అందజేయాలన్నారు. తక్షణమే మరమ్మతు చేయవలసిన భవనాలకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిద్ధం చేసి పంపాలన్నారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో వివిధ సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి వాటి స్థితిగతుల వివరాలను ఇంజనీరింగ్ విభాగానికి అందజేయాలన్నారు. తక్షణమే మరమ్మతు చేయవలసిన భవనాలకు సంబంధించిన ప్రతిపాదన లను సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిద్ధం చేసి పంపాల న్నారు. అలాగే జిల్లా సహకార అధికారి కూడా తనిఖీలు చేసి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నడుస్తుందా లేదా పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలకులుగా నియమించబడిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ మం డలి సభ్య కార్యదర్శి బి శ్రీధర్ ఈనెల 22వ తేదీన జిల్లాకు రానున్నారన్నారు. ఆలోగా ఎన్నికల అధికారులు వారి నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లు–జనాభా నిష్పత్తి, స్త్రీ పుంలింగ నిష్పత్తి యువ ఓటర్లకు సంబంధించిన రికార్డులు, బూతు స్థాయి అధికారుల రిజిస్టర్లు అన్నీ కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్సో ఆర్డీవోలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**మొవ్వ మేజర్ న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మొవ్వ శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామ సర్పంచ్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గత వారం రోజులుగా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు అతిథులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి కృష్ణకుమారి డిగ్రీ కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఎస్ఎంకె జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ జహీర్, సిడిపిఓ భానుమతి పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కూరాడలో గొంతెనమ్మ, నందేనమ్మ ఉత్సవాలు

**నందివాడ మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం కురాడ గ్రామంలో పర్యటించిన గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము. సోమవారం కూరాడ గ్రామంలో ఏర్పాటుచేసిన నందెంమ్మ, గొంతేనమ్మ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవార్లకు పసుపు, కుంకాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పంటలు పుష్కలంగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దేవతామూర్తులను ప్రార్థించినట్లు రాము తెలియజేశారు. అనంతరం పాత కూరాడ ఆర్.సి.యం చర్చ్ ను రాము సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులి ప్రసాద్, షష్టి వసంతరావు, పులి భుజంగరావు, పాగోలు వెంకటేశ్వరరావు, గోపు వెంకటేశ్వరరావు, పులి గంగాధర్ రావు, పులి సుధీర్, కమ్మగంటి గణేష్ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడివాడ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు



**నందివాడ,మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణంలో సోమవారం ముస్లిం సంచార జాతులకు బీసీ(ఈ) కుల ధ్రువీకరణ పత్రాలను గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ గురించి చంద్రబాబు, టీడీపీ పకోడీగాళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలు, నివాస స్థలాల కోసం టీడీపీ హయంలో ఒక్క ఎకరా సేకరించినట్లు నిరూపిస్తే ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజకీయాల నుండి తప్పుకుంటానని ఛాలెంజ్ చేశారు. సీఎంలుగా వైఎస్ఆర్,జగన్ గుడివాడ ప్రజల అవసరాల కోసం 625 ఎకరాల భూములు కొన్నారన్నారు. గుడివాడలో తన బంధువులు ఉన్నారని చెప్పుకునే చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉండి గుడివాడకు ఏంచేశారని ప్రశ్నించారు. రాష్ట్రప్రజలను ఆత్మబంధువులుగా చూసే జగన్ గుడివాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి 4 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. రామాయణం లో పిడకల వేటలా పనికిమాలిన టీడీపీ, జనసేన నేతలు రోడ్లపైకి వస్తున్నారు. ధనికుల కార్లకు బ్రేకులు వెయ్యకుండా రోడ్లపై తిరగాలనే ప్రతిపక్షాలు ఆరాట పడుతున్నాయన్నారు. ప్రతి పేద వాడిని ఆత్మబంధువుగా చూసే జగన్ వాళ్ల అవసరాలు తీర్చేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. చంద్రబాబు మాదిరి ఒక్క విడత ఏదైనా పథకం ఆపితే రాష్ట్రంలో రోడ్ల సమస్యను పరిష్కరించవచ్చని సీఎం జగన్ కు తాము చెప్పామన్నారు. ప్రాణం పోయినా ప్రజలకు ఇచ్చిన మాటను తప్పనని సీఎం జగన్ చెప్పారన్నారు. త్వరలో రాష్ట్రంలోని రోడ్ల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గత ప్రభుత్వాలకు బిన్నంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఇళ్లవద్దే 99% కుటుంబాల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమంతో సాధికారత : ఎమ్మెల్యే అనిల్ కుమార్



**మొవ్వ మేజర్ న్యూస్:** సంక్షేమంతోనే సాధికారత సాధించవచ్చని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని కోసూరు గ్రామంలో ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన రాష్ట్ర చరిత్రలో ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. గత పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేసిన చరిత్ర ఉందని, కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా కురాన్ గా బైబిల్ గా భావించి ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే ఇందిరా జడ్పిటిసి సభ్యులు ఆర్ పార్వతి గ్రామ సర్పంచ్ కే రమేష్ పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నేతలు పాల్గొన్నారు

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పద్దారాయుడు తోట శివారు రాచర్ల పాలెం, కోళ్ల పాలెం గ్రామాల్లో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని పాలన కూడా అదే విధంగా ఉందని ఆరోపించారు. పేద ప్రజల పొట్టలు కొట్టి వైసీపీ నేతలు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని, నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రామలింగేశ్వరరావు తులసీదాస్ యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ పనైపోయింది



**చందర్లపాడు, నవంబర్ 20, మేజర్ న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పోపూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి చేకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక జనసేన తెదేపా నేతలతో కలసి షూరిటీ బాండ్లను ప్రజలకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఈ రోజు స్కిల్ కేసులో నారా చంద్రబాబు నాయుడు కి రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడం చాలా సంతోషం అన్నారు. పోపూరుపోపూరు గడ్డ తెలుగుదేశం పార్టీ అడ్డా అని గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తెలియజేశారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు ఈనాడు వైసిపి నేతల ధన దాహార్తి, అక్రమ ఇసుక,గ్రావెల్ రవాణాలకు పూర్తిగా నాశనం అయిపోయాయి. అధికార పార్టీ నేతలు చేస్తున్న అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాలపై ఫిర్యాదులు చేస్తే అధికారులు పట్టించుకోవడం లేదు. తెలుగుదేశం పార్టీ జనసేన కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే వెంటనే సిఐడి కేసులు కడుతున్నారు. తెదేపా జనసేన సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనార్థం అత్యంత అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కోట వీరబాబు, మండల అధ్యక్షులు మేకల సుధాకర్, మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, బొందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతతో ముందుకు సాగాలి



కృష్ణలంక, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంకలో తారే జమీన్ పర్ (లైక్ స్టార్స్ ఆన్ ఎర్త్) అనే పేరుతో అంతర్జాతీయంగా పేరు పొందిన కార్యక్రమం. విద్యార్థులు పాఠశాలకు ఇష్టంగా రావాలి కాని కష్టంగా కాదు అనే అంశంపై అవగాహన కలిగిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి



ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ తారే జమీన్ పర్ (నేల మీద తారలు) ప్రపంచ వ్యాప్తంగా పిల్లలలో ఆసక్తి కలిగించిన చిత్రంగా పేరు గాంచినది. ఇషాన్ అనే ఎనిమిది సంవత్సరాల పిల్లవాడు పాఠశాల అంటే అయిష్టం. అతని అంతర్గత ఊహా ప్రపంచం అద్భుతాలతో కూడి ఉంటుంది. నికుంబ్ అనే గురువు శిక్షణలో వివిధ కళాత్మక, సృజనాత్మక శైలిలో, చదువులోను విజేతగా నిలుస్తాడు. అతని లా ప్రతి విద్యార్థి జీవితంలో సృజనాత్మకతతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాయన్నారు. నేల మీద తారలు వంటి ప్రీ ప్రైమరి విద్యార్థులలో పాఠశాల అంటే ఇష్టం కలిగించేలా, వారిలోని సృజనాత్మకతను వ్యక్తం చేస్తూ, ఫ్యాన్సీడ్రస్, ఫ్రీడమ్ ఫైటర్స్ వేషధారణ, క్రీడాకారులు, స్టోరీ టెల్లింగ్ రోల్ ప్లే, షో అండ్ టెల్, డ్రాయింగ్ మొదలైనకో కరిక్యులర్ యాక్టివిటీస్ లో పాల్గొని వారిలోని కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యమ్. యమ్ మురళి కృష్ణ, ఆర్.ఐ.జె. రాజేష్ బాబు, ప్రిన్సిపల్ కె.మహాలక్ష్మి, తదితర ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొని ప్రోత్సహించారు.

# విజయవాడలో తికమక తండా యూనిట్ సందడి



**తికమకతాండ మూవీ ట్రైలర్ చాలా బాగుంది**

**ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు**

**విజయవాడ, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** యువ హీరోలు తిరుపతి రామకృష్ణ, హరికృష్ణ నటించిన తిక మక తండా సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొనుందని ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు అన్నారు. కోడూరుకు చెందిన టిఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు కుమారులు రామకృష్ణ, హరికృష్ణ జంటగా నటించిన తిక మక తాండకు సంబంధించిన ట్రైలర్‌ను ఎమ్మెల్యేలు విజయవాడ బొబ్బూరి గార్డెన్స్‌లో ఓ కార్యక్రమంలో తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర యూనిట్ సినిమాకు సంబంధించిన విశేషాలను నిర్మాత తిరుపతి శ్రీనివాస రావు ఎమ్మెల్యేలకు వివరించారు. హీరోలు తిరుపతి రామకృష్ణ హరికృష్ణ హీరోయిన్ రేఖ నిరుష పాల్గొనగా, ఈ కార్యక్రమంలో 50 వేల మంది పైగా ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తికమక తాండ సినిమా ట్రైలర్ను విజయవాడ పశ్చిమ సెంట్రల్ ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు మల్లాది విష్ణువులు రిలీజ్ చేశారు.

తికమాక తండా సినిమాలోని ఓ పుత్తడి బొమ్మ అనే పాటను రిలీజ్ చేయగా, ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులు ట్రైలర్ చాలా బాగుందని పొత్తడిబొమ్మ సాంగ్ చాలా అద్భుతంగా వచ్చిందని సినిమా యూనిట్‌ను అభినందించారు. ఈ సినిమా ఎంతో విజయవంతంగా నడుస్తుంది అని యువ హీరోలు తిరుపతి రామకృష్ణ హరికృష్ణ లను అభినందించారు. సినిమా హీరోయిన్ రేఖా నిరుష కూడా స్కంద సినిమా తో పలు సినిమాలో నటించారు.

**ఎమ్మెల్యేలు సన్మానించిన టీఎస్ఆర్**

విజయవాడ పశ్చిమ, సెంట్రల్ ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణులను టీఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు సత్కరిం చారు. సినిమా హీరోలు తిరుపతి రామకృష్ణ హరికృష్ణ లు ఎమ్మెల్యేల దగ్గర ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం తిరుపతి శ్రీనివాసరావును ఇద్దరు ఎమ్మెల్యేలు ఆత్మీయంగా సత్కరించారు. తికమకతాండ యూనిట్ ను విజయ వాడకు చెందిన శివ, నరేష్, గోవింద్ ఆహ్వానించారు. వీరికి తిరుపతి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్య వైశ్యులు పాల్గొనగా తిక మాక తాండ సినిమా యూనిట్ పాల్గొన్నారు. విజయ వాడలో సందడి చేసిన తికమక తాండ సినిమా యూనిట్ విజయ వాడలో ఆర్యవైశ్య వైభవ్ 2.0 కార్యక్రమంలో సినిమా యూనిట్ సందడి చేశారు. సినిమా హీరోలు రామకృష్ణ, హరికృష్ణ, హీరోయిన్ రేఖ నిరోషా లు పాల్గొనగా వారితో సెల్ఫీలు దిగడానికి యువత పోటీపడ్డారు.

**డిసెంబర్ 15వ తేదీన తికమక తాండ సినిమా రిలీజ్**

తికమక తాండ సినిమా నిర్మాత టీఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత దినేత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీన ఈ సినిమాను వెండితెరపై రిలీజ్ చేస్తున్నట్లు, సినిమా అద్భుతంగా వచ్చిందని, ప్రేక్షకులు అందరినీ కూడా ఆకట్టుకుంటుందని, నూతనంగా వస్తున్న యువ హీరోలను ప్రేక్షకులు అందరూ ఆశీర్వదించాల్సినదిగా తిరుపతి శ్రీనివాసరావు కోరారు.





## శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు మారుమ్రోగాయి. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు వేకువ జామునే కృష్ణానదిలో పుణ్యస్థానాలు ఆచరించి శైవక్షేత్రాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి కార్తీక దీపాలను ఆలయ ఆవరణలో గల ఉసిరి చెట్టు వద్ద వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో శివనామస్మరణంతో దేవాలయాలు మారుమ్రోగాయి. రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు పవన్‌కుమార్ శర్మ వేదమంత్రోఛ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామి వార్లను విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని వేకనూరు ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో మచిలీపట్నంకు చెందిన 11 మంది వేద పండితుల సమక్షంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం, భక్తి శ్రద్ధలతో వేదమంత్రోఛ్ఛారణల నడుమ నిర్వహించారు. ఉదయం ఉభయ ముక్తేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## నూతన రోడ్లు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో రాజుపేట నేషనల్ కాలేజీ నుండి ఎస్.ఎన్. గొల్లపాలెం వెళ్లే రోడ్డు శారద నగర్ నుండి పోలాటి తిప్ప, కోన, పల్లె తుమ్మలపాలెం, కృష్ణా యూనివర్సిటీ రుద్రవరం దిగువనున్న గ్రామాల రహదారి చిన్నాపురం నుండి దిగవనున్న పలు గ్రామాల రహదారులు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా వాహనాలకు, ప్రయాణికులకు, పాదచారులకు ప్రమాద భరితంగా ఉన్నాయని తెలిపారు. ఇవన్నీ నూతన రోడ్లు నిర్మించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చినట్టు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి శ్రేణులు గడ్డం రాజు, గళ్ళ తిమోతి, వంపు గడవల చౌదరి, ఇలియాస్ భాష, కాంతారావు, పినిశెట్టి నాగఛాయాదేవి, లంకి శెట్టి నీరజ,గోపు సత్యనారా యణ, లంకె నారాయణ ప్రసాద్, పంచ పరవాలకాశీ విశ్వనాథ్, కర్రీ మహేష్, శాయన శివ, పుప్పాల ప్రసాద్, సుశీల, గంపల భవాని, ఈవనమణి బాబు, సుదర్శన్, గంపల కృష్ణ, కొండ మేస్త్రి, భాషి, శ్రీను, బుజ్జి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999